# పీడియాట్రిక్ COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు
# తల్లితండ్రులు/సంరక్షకులు తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు

## 6 నెలలు ఆపై వయసు ఉన్న పిల్లల కోసం COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు సిఫార్సు చేయబడ్డాయి.

### పిల్లలకు ఎందుకు వ్యాక్సిన్లు వేయించాలి?

యునైటెడ్ స్టేట్స్‌లో వ్యాక్సిన్ వల్ల మరణాన్ని నిరోధించగల వ్యాధుల్లో ఒకటైన ఫ్లూ వ్యాధి వల్ల ఎక్కువమంది చనిపోతున్నారు. యూ.ఎస్.లోని 15 మిలియన్ల మంది పిల్లలకి ఇప్పటికే COVID-19 సోకింది. 6 నెలల కంటే తక్కువ వయసు పిల్లలకి COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు వేయడం సాధ్యం కాదు కాబట్టి, వారి చుట్టూ ఉన్న ప్రతిఒక్కరూ వ్యాక్సిన్లు వేయించుకోవడం అవసరం. ఆరోగ్యంగా ఉండే పిల్లలు కూడా COVID-19 మరియు ఫ్లూ కారణంగా అనారోగ్యానికి గురౌతున్నారు. వారికి అనారోగ్యం సోకిందని మీరు గ్రహించే లోపు వారు దానిని ఇతరులకు వ్యాప్తి చేయవచ్చు.

తీవ్రమైన అనారోగ్యం పాలవ్వడం, ఆసుపత్రిలో చేరాల్సి రావడంతో పాటు COVID-19 మరియు ఫ్లూ కారణంగా మరణించడం లాంటివి జరగకుండా ఈ వ్యాక్సిన్లు సహాయపడతాయి. మీకు సమయం కలిసివస్తుందని అనిపిస్తే **COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లను ఒకేసారి తీసుకోవచ్చు** మరియు ఈ అనారోగ్యాల నుండి ఉత్తమ రక్షణ పొందవచ్చు.

### నా చిన్నారికి నేను ఏవిధంగా వ్యాక్సిన్లు వేయించాలి?

18 ఏళ్ల లోపు పిల్లలందరికీ డబ్బు ఏమీ తీసుకోకుండా సిఫార్సు చేయబడిన అన్ని వ్యాక్సిన్లనూ వాషింగ్టన్ రాష్ట్రం అందిస్తోంది. మీ చిన్నారికి సేవలందించే పీడియాట్రిషియన్ వద్ద లేదా క్లినిక్‌లో COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు ఇస్తున్నారో లేదో అడిగి తెలుసుకోండి.

ఆరోగ్య సంరక్షణ ప్రదాత లేని కుటుంబాలు ఒక ఆరోగ్య సంరక్షణ ప్రదాత, క్లినిక్ లేదా ఇతర ఆరోగ్య వనరుల కోసం **1-800-322-2588** నంబరు నుండి **Help Me Grow (హెల్ప్ మీ గ్రో) WA హాట్‌లైన్‌**కి కాల్ చేయవచ్చు లేదా **ParentHelp123.org**ని చూడవచ్చు. ఈ సర్వీస్ ఉచితం, భాషా సహాయం కూడా అందుబాటులో ఉంది.

అలాగే మీరు **Vaccines.gov** ని సందర్శిస్తే, మీకు దగ్గర్లో పిల్లలకు వ్యాక్సిన్లు వేసే ఏయే కేంద్రాల వద్ద COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చు.

## నా చిన్నారి ఎన్ని డోసులు తీసుకోవాలి?

### ఫ్లూ:

- మీ శిశువుకి లేదా 8 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న మీ చిన్నారికి మొదటిసారిగా ఫ్లూ వ్యాక్సిన్ వేయిస్తుంటే, వాళ్లకి **1 నెల విరామంతో 2 డోసులు** వేయించాలి.
- గతంలో ఫ్లూ వ్యాక్సిన్ వేయించుకున్న ఎవరికైనా సరే, ఒకే **1 డోసు** సరిపోతుంది.

### COVID-19:

- **6 నెలలు- 4 ఏళ్ల వయస్సు** పిల్లలకు 3-డోసుల Pfizer సిరీస్ లేదా 2-డోసుల Moderna సిరీస్ వేయించాలి.
- **5 ఏళ్లు ఆపై వయసు** పిల్లలకు Pfizer లేదా Moderna వ్యాక్సిన్ సింగిల్ డోసు వేయించాలి.

  మోస్తరుగా లేదా తీవ్ర స్థాయిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే 6 నెలల కంటే ఎక్కువ వయసు పిల్లలకు 3-డోసుల సిరీస్‌తో పాటు చివరి డోసు ఇచ్చిన కనీసం 2 నెలల తర్వాత, అదనపు డోసులు ఇవ్వొచ్చు.

*అందుబాటులోని COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్ ఎంపికల గురించి మరియు మీకు, మీ కుటుంబ సభ్యులకు సరిగ్గా సరిపోయేవాటి గురించి మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతని అడిగి తెలుసుకోండి.*



**COVID-19** వ్యాక్సిన్ గురించిన ప్రశ్నల కోసం:
సందర్శించండి: **VaccinateWA.org/kids**
కాల్ చేయండి: **1-833-VAX-HELP** (1-833-829-4357), # నొక్కండి
భాషా సహాయం కూడా అందుబాటులో ఉంది.

flu free WASHINGTON

Vaccinate WA
CovidVaccineWA.org

# తరచుగా అడిగే ప్రశ్నలు: COVID-19 & ఫ్లూ వ్యాక్సిన్లు

## నా చిన్నారికి గతంలో వ్యాక్సిన్లు వేయించినప్పటికీ, ఇప్పుడు మళ్లీ అప్‌డేట్ చేయబడిన వ్యాక్సిన్ వేయించాలా?

అవును. COVID-19 మరియు ఇన్‌ఫ్లూయెంజా వ్యాక్సిన్‌లనేవి రానున్న శ్వాసకోశ వైరస్ సీజన్‌లో ఎక్కువగా సోకగల వైరస్ జాతులను నిరోధించేలా అప్‌డేట్ చేయబడ్డాయి. వ్యాక్సిన్లు ప్రభావంతమైనవే అయినప్పటికీ, సమయం గడిచేకొద్దీ అవి అందించే రక్షణ తగ్గిపోతుంది. అందుకే, వ్యాక్సిన్ల విషయంలో అప్ టూ డేట్‌గా ఉండడమనేది ఈ రకమైన అనారోగ్యాల నుండి ఎప్పటికీ రక్షణ పొందడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గంగా ఉంటోంది. వ్యాక్సిన్ వేయించుకున్న దాదాపు 2 వారాలకు ఈ రక్షణ దొరకుతుంది.

## వ్యాక్సిన్లనేవి నా చిన్నారికి సురక్షితమైనవేనా?

అవును, COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లనేవి పిల్లల కోసం అత్యంత సురక్షితమైనవిగా పరిగణించబడుతున్నాయి. పిల్లలమీద జరిపిన COVID-19 వ్యాక్సిన్ సంబంధిత క్లినికల్ ట్రయల్స్‌లో ఎలాంటి తీవ్రమైన దుష్ప్రభావాలు కనిపించలేదు. ఫ్లూ వ్యాక్సిన్ అనేది 70 కన్నా ఎక్కువ ఏళ్లుగా సురక్షితంగా ఉపయోగించబడుతోంది. వ్యాక్సిన్ల భద్రత మరియు ప్రభావాన్ని తెలుసుకోవడానికి వాటిని పరీక్షిస్తారు, వాటిని ఎప్పుడూ పర్యవేక్షిస్తారు. తీవ్రమైన దుష్ప్రభావాలనేవి అత్యంత అరుదుగానే కనిపిస్తుంటాయి. COVID-19 మరియు ఫ్లూ వ్యాక్సిన్లు 6 నెలలు ఆపైబడిన ప్రతిఒక్కరి కోసం సిఫార్సు చేయబడ్డాయి.

## పిల్లలలో ఈ వ్యాక్సిన్ల వల్ల సాధారణంగా కనిపించే దుష్ప్రభావాలు ఎలా ఉంటాయి?

చేయి నొప్పి పెట్టడం, అలసట, తలనొప్పి మరియు కండరాల నొప్పి లాంటివి దుష్ప్రభావాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. దుష్ప్రభావాలనేవి సాధారణంగా తేలికపాటి నుండి మితమైన తీవ్రతతో ఉంటాయి. అలాగే, వ్యాక్సిన్ వేయించుకున్న 2 రోజులలోపు మొదలై, ఆ తర్వాత 1 నుండి 2 రోజుల లోపు తగ్గిపోతాయి. COVID-19 వ్యాక్సిన్లు మరియు మయోకార్డైటిస్/పెరికార్డైటిస్ మధ్య సంబంధం ఉందని అధ్యయనాల్లో తేలింది; అయితే, ఇది చాలా అరుదుగానే కనిపిస్తుంది, అదీగాక ఇది ఎక్కువగా COVID-19 ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది.

వ్యాక్సిన్ సంబంధిత దుష్ప్రభావాలతో పోలిస్తే COVID-19 మరియు/లేదా ఫ్లూ సోకిన పిల్లలకు వచ్చే ఆరోగ్య సమస్యలు ఎక్కువ. దుష్ప్రభావాలనేవి వ్యాక్సిన్(లు) పని చేస్తున్నాయని చెప్పే సంకేతాలు లాంటివి; COVID-19 లేదా ఫ్లూ వ్యాక్సిన్ల వల్ల ఆరోగ్యం పాడవ్వదు.

## పిల్లల అపాయింట్మెంట్ కోసం ఏం తీసుకురావాలి?

చాలా సందర్భాల్లో, 18 ఏళ్ల కంటే తక్కువ వయసు పిల్లలకు వ్యాక్సిన్ వేయించడం కోసం తల్లితండ్రులు మరియు సంరక్షకులు వారి సమ్మతి తెలియజేయాలి. సమ్మతి కోసం మీరేం చేయాలో వ్యాక్సిన్ కేంద్రంలో అడగండి. మీ పిల్లలకు ఏవైనా ప్రత్యేక అవసరాలు ఉంటే, అపాయింట్మెంట్ తీసుకుంటున్నప్పుడు వాటి గురించి కూడా చెప్పండి. మీ పిల్లలను ఊరడించడానికి ఉపయోగించే బొమ్మ లేదా స్టఫ్ చేసిన జంతువు బొమ్మ లాంటి వాటిని వెంట తెచ్చుకుంటే కూడా బాగుంటుంది.

## నాకు మరిన్ని ప్రశ్నలు ఉన్నాయి. నేను ఎక్కడికి వెళ్లాలి?

మరిన్ని ప్రశ్నలకు సమాధానాల కోసం **VaccinateWA.org/kids** కి వెళ్లండి. మీరు విశ్వసించే ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో కూడా మీరు మాట్లాడవచ్చు.

Washington State Department of HEALTH

**DOH 820-249 December 2023 Telugu**
ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1- 800- 525- 0127కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా doh.information@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.